కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐకేపీ ద్వారా 64, సహకార సంఘాల ద్వారా 153, కోఆపరేటివ్ సొసైటీల ద్వారా 11, ఇతరులు 6 కలిపి మొత్తం 234 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సన్న రకాలు, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు ప్రేమ్ కుమార్, మధుసూదన్ రాజ్, వెంకటేశ్వర్లు, మరియన్న, విజయ్ కుమార్, సాయి చరణ్, విజయ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్లు

డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 30 : డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటస్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఆయన బదిలీపై డోర్నకల్‌కు వచ్చారు. అలాగే, మరిపెడ మున్సిపల్ కమిషనర్‌గా నరేశ్‌రెడ్డి విధుల్లో చేరారు. డోర్నకల్‌లో పనిచేసిన నరేశ్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది విధుల్లో చేరిన కమిషనర్లకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నాలుగు రోజులు మార్కెట్‌కు సెలవులు

కేసముద్రం, అక్టోబర్ 30 : వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం తెలిపారు. గురువారం, శుక్రవారాలు దీపావళి, నవంబర్ 2, 3న సాధారణ సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. తిరిగి నవంబర్ 4న మార్కెట్‌లో క్రయవిక్రయాలు జరుగుతాయని, రైతులు గమనించాలని కోరారు.

పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30: దీపావళి సందర్భంగా పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు, మహిళలు , పెద్దలు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా దీపావళి జరుపుకోవాలని కోరారు. కాగా, ఆర్ఎస్సై నరహరి పదవి విరమణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా హెడ్‌కార్టర్‌లో నిర్వహించగా ఎస్పీ పాల్గొని ఆయనను సన్మానించారు.

మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో బుధవారం సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులకు ఎస్పీ ఆదేశాల మేరకు మాబ్ ఆపరేషన్, మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీస్ సిబ్బంది ఎలా స్పందించాలనే విషయంపై ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. హింసాత్మక ఘటనలు, గుంపులను నియంత్రిచడం, భాష్ప వాయువు ప్రయోగించడం వంటి అంశాలను వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

బీఆర్ఎస్ పోరాటంతోనే పెరగని విద్యుత్ చార్జీలు

- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు
- జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల సంబురాలు

నెల్లికుదురు : అంబేద్కర్ సెంటర్‌లో సంబురాలు చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, శ్రేణులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం ప్రజలపై ఎలాంటి విద్యుత్ భారం వేయలేదని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్‌పై అనేక రకాల టారీఫ్‌లను పెంచడానికి ప్రయత్నించిందని, దీంతో పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నిరంతరం పోరాటం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పది నెలల కాలంలోనే రూ.18 వేల కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. దీంతో బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ఈఆర్సీని ఒప్పించినట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా రైతులకు నిరంతరం సరఫరా చేసినట్లు చెప్పారు. దీంతో అందరికీ లాభం చేకూరిందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటూ పోరాడుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, రవి కుమార్, ఎడ్ల వేణు, నాయిని రంజిత్ కుమార్ మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, లునావత్ అశోక్ నాయక్, తేళ్ల శ్రీను, ఆవుల వెంకన్న, మహబూబ్ పాషా, షేక్ ఖాదర్ బాబా, రామకృష్ణ, గోపీ, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపునకు బీఆర్ఎస్ చెక్

నెల్లికుదురు : విద్యుత్ చార్జీలు పెంచాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నానికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెక్ పెట్టారని, దీంతో ప్రజలపై పడే రూ.18,500 కోట్ల భారం తగ్గిందని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. విద్యుత్ బిల్లుల తగ్గింపుపై బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని హర్షిస్తూ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్‌నాయక్ మాట్లాడుతూ సామాన్యుడిపై విద్యుత్ భారం పడకుండా ఈఆర్సీ కమిషన్ ఎదుట బీఆర్ఎస్ తమ వాదనలు బలంగా వినిపించిందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనను పక్కన పెట్టి కేసీఆర్, కేటీఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలు పాల్పడుతోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేకపోతు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, నాయకులు కాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, పులి రామచంద్రు, బోజ్యా నాయక్, అనిల్, అశ్విన్, ఎండీ రహమాన్, కొమ్ము అనిల్, మంద అశోక్, మాన్‌సింగ్, విజయ్ యాదవ్, కందగట్ల వెంకటేశ్, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

అన్యాయం జరిగితే సహించేది లేదు...

తొర్రూరు/పెద్దవంగర : రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగితే సహించేది లేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకుని బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా బుధవారం తొర్రూరు, పెద్దవంగర పార్టీ కార్యాలయాల్లో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ నియంత్రణ మండలి చార్జీల ప్రతిపాదనను తిరస్కరించడం ఇదే తొలిసారి అన్నారు. ఇది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ప్రజల విజయమని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు సోమ నర్సింహా రెడ్డి, ప్రమోద్, శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డి, వీరభద్రారావు, కాలునాయక్, శ్రీనివాస్‌రావు, మణిరాజ్, రవి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, భూపతి, జనార్దన్, రాజు, ఉప్పలయ్య, వెంకన్న, దేవేందర్‌రావు, సురేందర్, వెంకటరమణ, రాజు, సంజయ్, సుధీర్‌కుమార్, సమ్మయ్య, పటేల్‌నాయక్, దీపికారెడ్డి, వెంకట్రామయ్య, హరీశ్‌యాదవ్, అనుదీప్ పాల్గొన్నారు.

తొర్రూరులో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

పెద్దవంగరలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మద్యం మత్తులో గడ్డి మందు తాగిన వృద్ధుడు

దవాఖానలో చికిత్స పొందుతూ మృతి

సత్యం(ఫైల్)

గార్ల, అక్టోబర్ 30 : మద్యం మత్తులో గడ్డి మందు తాగిన వృద్ధుడు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని కొత్తపోచారం గ్రామానికి చెందిన నల్లగుంట సత్యం (70) మంగళవారం తాగిన మైకంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో మిర్చి పంట కోసం తెచ్చిన గడ్డి మందును తాగి స్పృహ కోల్పోయాడు. చుట్టపక్కల వారు గమనించి ఆయనకు గార్ల ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు మృతుడి కుమారై ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

నర్సింహులపేట, అక్టోబర్ 30 : మండలంలోని పడమటిగూడేనికి చెందిన ఓ వివాహిత తన ఇద్దరు పిల్లలతో సహ అదృశ్యమైంది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన హెచ్ స్వప్న తన పిల్లలు దీక్ష, నిఖితతో కలిసి ఈ నెల 16న హైదరాబాద్‌లోని తన భర్త యాకయ్యకు దగ్గరకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. కానీ, స్వప్న హైదరాబాద్‌కు వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు 15 రోజులుగా బంధువుల గ్రామాల్లో వెతికారు. అచూకీ దొరకక పోవడంతో స్వప్న అక్క మందుల మనిత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

కురవి, అక్టోబర్ 30 : రెండేళ్ల క్రితం మండలంలోని పెద్ద తండా, స్టేషన్ గుండ్రాతి మడుగు, చౌలా తండా, బంచరాయి తండాతోపాటు మరికొన్ని గ్రామాల గిరిజన రైతులు 50 మంది నుంచి సుమారు రూ.26 లక్షల ధాన్యం కొనుగోలు చేసి, డబ్బులు ఇవ్వకుండా రైతులను మోసం చేసి ఉడాయించిన నిందితుడిని కురవి ఎస్సై గండ్రాతి సతీశ్ అరెస్టు చేసి, బుధవారం రిమాండ్‌కు పంపారు. 2022లో చౌలాతండాకు చెందిన బట్టు లచ్చు అనే రైతు ఫిర్యాదు మేరకు పోలంపల్లి తండాకు చెందిన బాధవత్ శంకర్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి పోలీసులకు దొరకకుండా శంకర్ కుటుంబ సమేతంగా తప్పించుకుని తిరుగుతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఇతర రాష్ట్రంలో తల దాచుకున్న శంకర్‌ను పట్టుకుని, అతడి నుంచి అశోక్ లేలాండ్ వాహనాన్ని జప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. దీంతో పది గ్రామాలకు చెందిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా, రెండేళ్లుగా తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని అరెస్ట్ చేసిన ఎస్సై సతీశ్, హెడ్‌కానిస్టేబుల్ ఉపేందర్, పీసీ రమేశ్‌ను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ సర్వయ్య అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చెక్కు అందిస్తున్న నాయకుడు బండ భిక్షంరెడ్డి

నర్సింహులపేట, అక్టోబర్ 30 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు బాధితులకు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ బండ భిక్షం రెడ్డి బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో రూప్లా తండాకు చెందిన గుగులోత్ మంగ్యకు రూ.13500, వంతపడలకు చెందిన వెలిశాల సోమయ్య రూ.60 వేలు, వెలిశాల ఐలమ్మ రూ.22,500. నర్సిహాపురం బంజరకు చెందిన పీ భద్రమ్మకు రూ.28,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, వారికి అందజేశారు. కార్యక్రమంలో సంకపల్లి నరసింహారెడ్డి, భూక్య వీరన్న, మడుపు సోమనర్సయ్య చారి, మిరియాల వెంకన్న, మంచినీళ్ల శ్రీనివాస రెడ్డి, అల్వాల నవీన్, కొండబత్తిని జగదీశ్వర్ పాల్గొన్నారు.

'గిరిజన శాఖలో డిప్యూటేషన్లను రద్దు చేయాలి'

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల్లో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోను కలిసి వినతి పత్రం అందజేశారు. వసతి గృహాల్లో వార్డెన్లు దళారులుగా మారి, విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కల్పించడం లేదని ఆరోపించారు. డైట్ బిల్లుల కోసం కక్కుర్తి పడి పని చేయకపోవడంతో అనేక సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేశ్‌నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

స్వీట్ షాపుల్లో తనిఖీ


షాపులో తనిఖీ చేస్తున్న రోహిత్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : పట్టణంలోని స్వీట్ షాపుల్లో బుధవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. స్టేషన్ రోడ్‌లోని మిఠాయి పొట్లం స్వీట్ షాప్‌లో మూడు రోజుల క్రితం సందీప్ అనే ఉద్యోగి జ్యూస్ కొనుగోలు చేయగా అది తాగిన అతడి కుటుంబ సభ్యులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన ఫిర్యాదు మేరకు తనిఖీ చేసినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా షాపులో సుమారు రూ.5వేల విలువైన కాలంచెల్లిన స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కాగా, కాలంచెల్లిన జ్యూస్, స్వీట్లను అమ్ముతున్న షాపును సీజ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నాల యుగేందర్ డిమాండ్ చేశారు.

నత్తనడకన రోడ్డు నిర్మాణ పనులు

- మూడేళ్లుగా సాగదీత
- రోడ్డు నిర్మాణానికి ప్రజలు సహకరించాలి
- ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు

అసంపూర్తి రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుంచి పత్తిపాక వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నత్తనడక నడుతున్నాయి. మూడేళ్ల క్రితం రూ.5 కోట్ల వ్యయంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ పనులు చేపట్టారు. అయినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. కాలనీవాసులు గతంలో అనేక సార్లు ఎమ్మెల్సీ రవీందర్ రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఎమ్మెల్సీ స్పందించి అదనపు కలెక్టర్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం ఆగిపోయిన రోడ్డు పనులను పరిశీలించారు. టౌన్ మున్సిపల్ ఏఈలు, డీఈలతో సమావేశం నిర్వహించి, పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ వాసులకు మంచి సౌకర్యాలు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మొత్తం 66 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి అంచనా వేసినట్లు పేర్కొన్నారు. రోడ్డు వెంట ఉన్న సుమారు 120 కుటుంబాలు అంగీకరించడంతో పనులు ప్రారంభించారు. కేవలం ఆరుగురు మాత్రమే తమ ఇండ్లు పోతున్నాయని కోర్టులో కేసులు వేశారని, వారి వల్ల చాలామందికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. సరైన రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు లేక ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కోర్టులో కేసులు వేసిన వారు వెంటనే ఉపసంహరించుకుని రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. అలాగే, కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకం వచ్చినా తానే స్వయంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ రవీందర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రవీణ్, డీఈ ఉపేందర్, వార్డ్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

గార్ల : సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో హరిప్రసాద్

మహబూబాబాద్ రూరల్/గార్ల/డోర్నకల్/పెద్దవంగర/ దంతాలపల్లి, అక్టోబర్ 30 : సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని రామచంద్రాపురం కాలనీలో సర్వేలో భాగంగా పలు ఇండ్లను ఆయన సందర్శించారు. సర్వే విధానాన్ని సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా చూసుకోవాలని సూచించారు. కాలనీలో డబుల్ సర్వే కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, గార్ల మండల పరిషత్ కార్యాలయంలో కులగణనపై అంగన్వాడీలు, కార్యదర్శులు, వీవోఏలు సీఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో హరి ప్రసాద్ వారికి దిశానిర్దేశం చేశారు. డిప్యూటీ సీఈవో నర్మద, ఎంపీడీవో మంద మంగమ్మ, తహసీల్దార్ రవీందర్, ఏపీవో స్వజన్ స్వరూప్, ఏపీఎం నరేశ్‌కుమార్, ఆర్ఐలు రామకృష్ణ, స్వప్న పాల్గొన్నారు. డోర్నకల్ మండలం అమ్మపాలెంలో జరుగుతున్న సర్వేను జడ్పీ సీఈవో పురుషోత్తం పరిశీలించారు. అనంతరం మండల పరిషత్‌లో సమావేశం నిర్వహించి సిబ్బందికి సర్వేపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మీర్జా మున్వర్ భేగ్, పంచాయతీ కార్యదర్శులు రమణ మూర్తి, వెంకటేశ్, అన్వర్, నరేశ్, సంపత్ పాల్గొన్నారు. పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి రైతువేదికలో సర్వేపై నిర్వహించిన సదస్సులో ఎంపీడీవో ఎంపీడీవో వేణుమాధవ్ పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. తహసీల్దార్ మహేందర్, ఏఈలు యాకూబ్ పాషా, సురేశ్, ఆర్ఐ లష్కర్ పాల్గొన్నారు. దంతాలపల్లిలోని రైతు వేదికలో జరిగిన సదస్సులో తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ అవగాహన కల్పించారు. ఎంపీడీవో వివేక్‌రాం, ఎంపీవో అప్సర్‌పాషా, డీటీ శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే, కుమ్మరికుంట్ల గ్రామంలో జరుగుతున్న సర్వేను డీఎల్పీవో పుల్లారావు పరిశీలించారు.

ఎంఈవో కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపు

కురవి, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఆర్థోపెడికల్, సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నిషాంత్ మాట్లాడుతూ ప్రతి బుధవారం ఎంఈవో కార్యాలయంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాళ్లు, చేతులు వంకర తిరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు వీరేందర్, మంగీలాల్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

తొర్రూరు, అక్టోబర్ 30 : ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈవో బుచ్చయ్య సూచించారు. బుధవారం మండలంలోని అంబేద్కర్‌నగర్ దుబ్బ తండా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. హెచ్ఎంలు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలి

కొత్తగూడ, డిసెంబర్ 30 : ఉమ్మడి కొత్తగూడ మండలంలో రూ.లక్షల ఉపాధి హామీ నిధులను దోపిడీ చేసిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో భారీ ఎత్తున అవినీతి బయటపడినా రికవరీ పేరిట చేతులు దులుపుకోవడం విచారకరమన్నారు. పీఆర్ శాఖ ద్వారా సీసీ రోడ్లు వేయకుండానే గుట్టుచప్పుడు కాకుండా నిధులను డ్రా చేసిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

కేసముద్రం : మార్కెట్‌లో తడిసిన ధాన్యం

నర్సింహులపేట : గాలివానకు నేలవాలిన వరి

కేసముద్రం/నర్సింహులపేట, అక్టోబర్ 30 : జిల్లాలో బుధవారం కురిసిన అకాల వర్షానికి పలువురు రైతులు నష్టపోయారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. ఈ ఏడాది రైతులు వానకాలంలో సాగు చేసిన వరి పంట చేతికి వచ్చింది. దీంతో కోతలు ప్రారంభించి ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి ఆరబోస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి వర్షం కురవడంతో కొంత మంది రైతులు ధాన్యం తడిసిపోయింది. అలాగే, నర్సింహులపేట మండలంలో బలమైన గాలులు వీచి, వర్షం పడడంతో చేతికి వచ్చిన వరి, పత్తి తడుస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతకు వచ్చిన వరి పొలం నేలవాలుతోందని కన్నీటి పర్యంతమవుతున్నారు. కాగా, వర్షానికి జనగామ మార్కెట్‌లో ధాన్యం, ఎనుమాముల మార్కెట్‌లో పత్తి తడిసిపోయింది.

పిడుగుపాటుకు పశువుల మృతి

కురవి : బుధవారం పడిన పిడుగుపాటుకు మూడు పశువులు మృతిచెందాయి. మండలంలోని మొగిలిచర్లలో ఇరుకులపాటి నర్సయ్యకు చెందిన పాడిగేదేతోపాటు జుజ్జూరుతండా గ్రామంలో ధరావత్ హేమసుందర్‌కి చెందిన రెండు ఎడ్లు మృతిచెందాయి.

చాంబర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి భరోసా

ఎమ్మెల్యేతో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

తొర్రూరు, అక్టోబర్ 30 : చాంబర్ ఆఫ్ కామర్స్‌తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి హమీ ఇచ్చారు. తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్‌కు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మచ్చ సురేశ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడి హీరాధర్, కోశాధికారిగా చిదురాల శ్రీనివాస్ విజయం సాధించారు. ఈ మేరకు మచ్చ సురేశ్‌తో పాటు కమిటీ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డితో పాటు ఝాన్సీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేశ్‌ను ఎమ్మెల్యే అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, వనమాల ప్రకాశ్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికార సాధనకు కృషి చేయాలి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న బీసీ నాయకులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 30 : బీసీలు ఐక్యంగా రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లను రద్దు చేయాలన్నారు. చట్ట సభలో బీసీలకు తగిన రిజర్వేషన్ కల్పించాలని కోరారు. బీసీలు ఏకమై స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం బీసీ రాజ్యాధికార సాధన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గండి వీరేందర్, గోపీ, శ్రీధర్, విష్ణు విజలయలక్ష్మి, మోహన్ రావు, నరేశ్, చందర్, మధు పాల్గొన్నారు.

పేదలకు వరం 'కల్యాణ లక్ష్మి'

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

బయ్యారం, అక్టోబర్ 30 : పేదలకు వరంగా కల్యాణ లక్ష్మీ పథకం నిలుస్తున్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ విజయ అధ్యక్షతన బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు పడే ఇబ్బందిని తొలగించాలని కల్యాణ లక్ష్మి పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. అనంతరం కొత్తపేటలో ఏర్పాటు చేసిన సహకార సంఘం ఎరువుల విక్రయ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు. సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్ నాయక్, శ్రీనివాసరెడ్డి, వేల్పుల శ్రీను, వెంకటపతి, శ్రీనివాస్, సోమేశ్, రామ్మూర్తి, భాస్కర్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

గార్ల, అక్టోబర్ 30 : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని పుర వీధుల్లో కార్మికులు డప్పులు కొడుతూ ప్రదర్శన నిర్వహించి, రాస్తారోకో చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌వద్ద జరిగే రీలే నిరహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడమర్తి దాస్, దస్తగిరి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయకులు రమేశ్ విజయ, దేవీలాల్, వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.

సంపత్ రావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంపత్ రావు సేవలు మరువలేనివి

నెల్లికుదురు, అక్టోబర్ 30 : ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఎంతమంది విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలిపిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మట్టపల్లి సంత్‌రావు సేవలు మరువలేనివని ఎంఈవో రాందాస్ అన్నారు. మండలంలోని మేచరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పనిచేస్తున్న మట్లపల్లి సంపత్ రావు బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎంఈవో పాల్గొని మాట్లాడారు. సంపత్ రావు పనిచేసిన ప్రతిచోట విద్యాభివృద్ధికి తన సొంతంగా ఖర్చు పెట్టి విద్యార్థులకు వసతులు కల్పించారన్నారు. ఆయన సేవలు గుర్తించి కలెక్టర్ స్వయంగా సన్మానించారన్నారు. అనంతరం మట్టపల్లి సంపత్‌రావు–సుకన్య దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మేచరాజుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మంగతాయి, సంగెం, పెద్ద వంగర, పర్వతగిరి, రాయపర్తి ఎంఈవోలు గుగులోత్ రాము, శ్రీనివాస్, జీ లింగారెడ్డి, రంగయ్య, రిటైర్డు టీచర్ కురపాటి వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు పీ కవిత, ఎండీ సుల్తానా, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు రాజ, పీఆర్టీయూ ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి పీ రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌కు సన్మానం

సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కేసముద్రం, అక్టోబర్ 30 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన గంట సంజీవరెడ్డి, డైరెక్టర్‌గా నియమితులైన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఓలం రమేశ్‌ను బుధవారం మార్కెట్‌లో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొయ్యగూరి యాకూబ్‌రెడ్డి, ఓలం శ్రీనివాస్, సంకు శ్రీపాల్‌రెడ్డి, ఓలం వీరభద్రారావు, తాటికొండ శ్రీనివాస్, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి శేఖర్, ఓలం సందీప్, శివకుమార్ పాల్గొన్నారు.

'వేరే ప్రాంతంలో సబ్ స్టేషన్ నిర్మించాలి'

కేసముద్రం, అక్టోబర్ 30 : నూతనంగా మంజూరైన సబ్‌స్టేషన్‌ను తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కాకుండా వేరే ప్రాంతంలో నిర్మించాలని కోరుతూ చైతన్య నగర్ కాలనీ వాసులు బుధవారం కలెక్టర్, విద్యుత్ ఎస్ఈ, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కొమ్ము రాహుల్, సంజీవ, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెపాక శంకర్, కొమ్ము రామకృష్ణ, బిర్రు సాంబయ్య, మురళి, శ్రీను, నవీన్ పాల్గొన్నారు.